
రామప్పలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# సంబురంగా సద్దులు

- చివరి రోజు అంబాన్నంటిన బతుకమ్మ వేడుకలు
- ఆడి పాడిన మహిళలు, యువతులు, చిన్నారులు
- భూపాలపల్లిలో గండ్ర జ్యోతి, ములుగులో జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి హాజరు

జయశంకర్ భూపాలపల్లి (నమస్తే తెలంగాణ)/ కృష్ణకాలనీ/ములుగు రూరల్, అక్టోబర్ 22: సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యాప్తంగా అంబరాన్నంటాయి. మహిళలు, యువతులు, చిన్నారులు ఉదయాన్నే తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం దేవాలయాలు, చెరువులు, ఆట స్థలాలకు చేరుకొని ఒకచోట బతుకమ్మలను పెట్టి గౌరమ్మను కీర్తిస్తూ పాటలు పాడి, చుట్టూ తిరుగుతూ ఆడారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పలు ప్రదేశాల్లో జరిగిన వేడుకల్లో మహిళలతోపాటు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని ఆడిపాడారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి బతుకమ్మను పేర్చి వేడుకలు నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద మహిళలు, యువతలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ ఆడారు. జడ్పీ చైర్‌పర్సన్, ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి మహిళలతో కలిసి ఆడారు.


భూపాలపల్లి రెడ్డి కాలనీలో బతుకమ్మ ఆటస్థలం డెకరేషన్


భూపాలపల్లి జిల్లా కేంద్రంలో..


ములుగులో..


భూపాలపల్లిలో బతుకమ్మ ఆడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి


ములుగు తోపుకుంట వద్ద బతుకమ్మ ఆడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి


పస్రాలో బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు


ములుగు జిల్లా కేంద్రాలో బతుకమ్మలతో మహిళలు, యువతులు, చిన్నారులు




